# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE(A) KAKINADA

# BA SPECIAL TELUGU

# 4TH SEMESTER

# PAPER 9

# PRAHINA TELUGU SAHITYA VIMARSA

# కవి - కావ్యం - పరిచయం

ప్ర. 1. కావ్య నిర్వచనాలను వివరించండి.

జ॥ లోకంలో కావ్యం, కవిత్వం అనే పదాలు రెండూ ఒకే అర్థంలో వాడబడుతున్నాయి. ఈ శబ్దాల ఉత్పత్తి మాట ఎలావున్నా వీటి స్వరూపాన్ని బట్టి వీటి అర్థంలో కొంత తేడా కన్పిస్తుంది. ఒక రచయితను గూర్చి "అతడు కవిత్వం చెప్పాడు" అని అంటే "అతడు పద్య రచన చేశాడు" అనే అర్థం వస్తుంది. 'అతడు కావ్యం వ్రాశాడు' అని అంటే అతడు పద్య రచన చేశాడనే అర్థం స్ఫురించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అతడు రచించిన కావ్యం పద్యమయం కావచ్చు. గద్యమయం కావచ్చు. పద్య గద్యమయంకావచ్చు. కాని కవిత్వమంటే మాత్రం పద్యరచన అనే అర్థాన్ని మాత్రమే గ్రహించాలి. సాహిత్య గ్రంథాలన్నీ కావ్యాలవుతాయి. కాని కవిత్వం కాదు. సాహిత్యంలో ఛందోబద్ధమైన దాన్నే కవిత్వం అంటారు.

భారతీయ ఆలంకారికులు :

ప్రాచీన కాలంనుండి మన దేశంలోనూ, పాశ్చాత్య దేశాల్లోనూ కావ్య, కవిత్వాల పేరుతో నున్న ఈ కళను గూర్చి ఎన్నో నిర్వచనాలు వెలువడ్డాయి. మన అలంకారికులు ఈ కళను కావ్యం పేరుతో పాశ్చాత్యులు కవిత్వం పేరుతో నిర్వచించారు కాని అవన్నీ కూడా అసమగ్రాలుగానే నిలిచిపోయాయి, కాబట్టి 'కొంత మేరకు ప్రామాణికంగా భావింపబడిన కొందరు ఆలంకారికుల నిర్వచనాలను పరిశీలించవలసిన అవసరం వుంది.దండి "ఇష్టార్థ వ్యవచ్ఛిన్నా పదావళీ కావ్యం" (రమణీయమైన అర్థంతో కూడిన పదాల సమూహమే కావ్యం)

అని పేర్కొన్నాడు. "శబ్దారౌ సహితౌకావ్యం" (శబ్దార్థాలతో కూడినదే కావ్యం) అని భామహుడు అన్నాడు. "రసానుభూతియే కావ్య పరమ లక్ష్యం కావ్యానికి ధ్వని ఆత్మవంటిది" అని ఆనందవర్ధనుడు ధ్వని ప్రాధాన్యాన్ని పేర్కొన్నాడు. తదదోషాశబ్దార్థా సగుణావనలంకృతీపునః క్వాపి (దోషరహితాలు, గుణసహితాలు అయిన శబ్దార్థాలు కావ్యం) అని మమ్మటుడు నిర్వచించాడు. ఏదైనా ఒక చిన్న దోషమున్నంత మాత్రాన అది కావ్యం కాదని చెప్పటం సమంజసంకాదు. పెద్ద పెద్ద దోషాలు ఉన్న కావ్యాలెన్నో గొప్ప గొప్ప కావ్యాలుగా ప్రశంసింపబడ్డాయి. కాబట్టి ఈ నిర్వచనం సరైనదికాదు అని విశ్వనాథుడు, మమ్మటుని నిర్వచనాన్ని ఖండించి వాక్యం రసాత్మకం కావ్యం (రసాత్మకమైన వాక్యమే కావ్యం) అని అభిప్రాయపడ్డాడు. జగన్నాథ పండితరాయలు విశ్వనాథుని అభిప్రాయాన్ని ఖండించి రసవంతమైన వాక్యమే కావ్యమైతే ఏ విధమైన రస స్పర్శలేని రమణీయ వర్ణనలన్నీ కావ్య శబ్దార్థాలు కాకుండా పోతాయి కాబట్టి ఈ వాదన అంగీకరింపతగిందికాదు" అని రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యమ్ (రమణీయమైన అర్థాన్ని ప్రతిపాదించే శబ్దం కావ్యం) అని నిర్వచించాడు. రమణీయ అనే శబ్దం ఆహ్లాదాన్ని కలిగించు అనే అర్థం కల్గివుంది. కావున సహృదయుడైన వానిక అహ్లాదాన్ని కల్గించేదే ఉత్తమ కావ్యం అని వీరు భావించారు. ఈ కావ్య నిర్వచనాల్లో జగన్నాథుని నిర్వచనమే కొంత వరకు సమంజసమైనదిగా కన్పిస్తూ వుంది. వీరంతా కేవలం శాస్త్రకారులే కాకుండా విమర్శకులు, రచయితలుగా కూడా వుండటం ఒక విశేషంగా గోచరిస్తుంది.

పాశ్చాత్యుల కావ్య నిర్వచనాలు :

పాశ్చాత్యుల్లో ప్రముఖుడైన శామ్యూల్ జాన్సన్ Poetry is metrical composition. It is the art of uniting pleasure with truth by calling forth imagination or the help of reason. (కవిత్వమంటే ఛందోబద్ధమైన రచన. అది బుద్ధి, భావన సాధనాలుగా ఆనందసత్యాల ఐక్యాన్ని సంఘటపరచే కళ) అని కవిత్వాన్ని నిర్వచించాడు."Poetry we will call musical thought"(సంగీతాత్మకమైన ఆలోచనయే కవిత్వం) అని భావించాడు."Poetry in general sense may be defined as the expression of the imagination" (ససాధారణ భావనలో భావాన్ని వ్యక్తీకరణ చేయటమే కవిత్వం) అని షెల్లీ అభిప్రాయపడ్డాడు."Poetry is the language of imagination and emotions" ( వ్వ శబ్ద స్వరూపమే కవిత్వం) అని హెజ్లిట్ పేర్కొన్నాడు."Poetry is the emotion, recollection in tranquility" ( ం ఎప్పుడూ పొంగిపోతూ వచ్చే శక్తిమంతమైన అనుభూతులతో నిండి వుంటుంది) అని వర్డ్స్ వర్త్ తన అభిప్రాయాన్ని స్పష్టం చేశాడు.ఈ విధంగా పాశ్చాత్య పండితులు కవితా నిర్మాణ కారణాలను ప్రయోజనాలను గూర్చి వివరించారు. వీరి అభిప్రాయాల్ని బట్టి "రసభావాలుగా భావించే రచనే కవిత్వం దాని ప్రయోజనాలు ఆనందం, బుద్ధి వికాసాలను కల్గించటమే" అని భావించినట్లు స్పష్టమగుతుంది.

............................

ప్ర.2. కావ్య భేదాలను తెలిపింది?

ప్రపంచమే సాహిత్యం ఆ సాహిత్యాన్నే విమర్శకులు వాఙ్మయంగా పరిగణిస్తారు. అట్టి సాహిత్యంలో భిన్నభిన్న రూపాలతో, భిన్నభిన్న నామాలతో పిలువబడే వివిధ కావ్యాలు ఇమిడి వుంటాయి. ఈ కావ్యాలన్నింటిని వర్గీకరించి వాటి వాటి

లక్షణాలను బట్టి కొన్ని భాగాలుగా విభజించటానికి మన అలంకారికులు, పాశ్చాత్యులు కొన్ని ప్రమాణాలను అనుసరించారు. వారి విభాగ పద్ధతికి, మన వారి విభాగపద్ధతికి ఒక్కొక్క యెడ సాదృశ్యం, ఒక్కొక్కయెడ విభేదం కన్పిస్తుంది.భారతీయ అలంకారికులు ఛందస్సు ప్రమాణం చేసుకొని కావ్యాల్ని పద్యమయాల్ని పద్య కావ్యాలుగా, గద్యమయాల్ని గద్య కావ్యాలుగా, పద్య గద్యమయాల్ని చంపూకావ్యాలుగా విభజించారు. ప్రదర్శనా ప్రమాణాన్ని పురస్కరించుకొని వినటానికి రంగస్థలంపై ప్రదర్శించే సమయంలో చూడటానికి యోగ్యాలైన కావ్యాల్ని దృశ్య కావ్యాలని, కేవలం వినటానికి మాత్రమే యోగ్యాలైన వాటిని శ్రవ్య కావ్యాలని పేర్కొన్నారు. అప్పకవి మొదలైన లాక్షణికులు పాడుకోటానికి అనుకూలంగా వున్న అన్నమయ్య కీర్తనలు, క్షేత్రయ్యపదాలు, త్యాగయ్యకృతులు మొదలైన వాటిని సంగీత కావ్యాలుగా, కేవలం సాహిత్యం ప్రధానంగా వుండే కావ్యాల్ని సాహిత్య కావ్యాలుగా మరొక విభాగం చేశారు.పద్యకావ్యాల్లో నిబద్ధ కావ్యాలు, అనిబద్ధ కావ్యాలు అని రెండు భేదాలున్నాయి. సంధి సామాగ్రితో ప్రకృష్టమైన బంధంతో, విస్తృతమైన, ఉదాత్తమైన ఇతివృత్తంతో కూడియున్న కావ్యం నిబద్ధ కావ్యం. దీన్నే దండి సర్గబంధమని, మహాకావ్యమని పేర్కొన్నాడు. తెలుగులో దాన్నే ప్రబంధమంటున్నారు. సంధి సామాగ్రి అంటే ఒక కావ్యంలో వున్న పద్యాలన్నింటిని, పూల దండలా ఒకే దారానికి నిబంధించెడి కథ. ఆ కథను అలంకరించెడి వర్ణనలు, దానిని నడిపెడి పాత్రలు మొదలైన సాధనాలతో మొదటి నుండి చివరి వరకు విడదీయరాని సంబంధం కలిగించెడి రచనే నిబద్ద కావ్యం. ఈ లక్షణాలు లేకుండా కథ, పాత్రలు, వర్ణనలు వేటికవే విడివిడిగా వుంటే అది అనిబద్ధ కావ్యం. అనిబద్ధకావ్యాల్లో

మరికొన్ని భేదాలున్నాయి. ఇతర పద్యాలతో సంబంధం లేకుండా స్వయం సంపూర్ణమైన పద్య రచన ముక్తకం అవుతుంది. అమరుకం గాథాసప్తశతి ఈ కోవకు చెందుతాయి. పరస్పరాపేక్ష కల్గిన ఐదు పద్యాల సముదాయం కులకం. అలాగే వాడుకలోనున్న పంచరత్నాలు. నవరత్నాలు, నక్షత్ర మాలికలు, శతకాలు వంటి రచనలన్నీ అనిబద్ధ కావ్యాలకోవకు చెందుతాయి.ఇతివృత్తం ఆధారంగా కావ్యాలు ప్రఖ్యాతం, ఉత్పాద్యం, మిశ్రమం అని మూడు రకాలుగా వున్నాయి. ప్రసిద్ధి చెందిన పురాణ కథ ప్రఖ్యాతం. కేవలం కల్పితమైనది ఉత్పాద్యం కొంత కల్పితం, కొంత ప్రసిద్ధం అయిన కథ మిశ్రమం. మిశ్రమ కావ్యాలు సానబట్టిన రత్నాలులా ప్రకాశిస్తాయని రామరాజ భూషణుడు చెప్పాడు. అర్థాన్ని బట్టి కూడా కావ్యాలను ధ్వనికావ్యాలు, గుణిభూత వ్యంగ్య కావ్యాలు, చిత్రకావ్యాలు అని మూడు రకాలుగా విభజించారు. రసం, అలంకారం, ఇతివృత్తం మొదలైన వాటిల్లో ఏదో ఒకటి ప్రధానంగా వుంటే దాన్ని ధ్వని కావ్యం అని అన్నారు. దీన్నే ఉత్తమ కావ్యం అని కూడా పిలుస్తారు.3జగన్నాథ పండితరాయలు కావ్యాల్ని ఉత్తమోత్తమాలు, ఉత్తమాలు, మధ్యమాలు, అధమాలు అని నాలుగు రకాలుగా విభజించాడు. భోజుడు కావ్యం, శాస్త్రం, ఇతిహాసం, కావ్యశాస్త్రం, కావ్యేతిశాస్త్రం, శాస్త్రేతిహాసం అని ఆరు విభాగాలు చేశాడు. పైన చెప్పుకున్నవిభాగాల్లోను చేరకుండా ప్రత్యేకంగా వుండే మరికొన్ని కావ్యభేదాలు వున్నాయి. వ ప్రతివర్ణి, వంశం, మన్వంతరం, వంశానుక్రమం అనేవి పురాణాలకు చెందిన కొన్ని భాగాలు, దీని తర్వాత ప్రక్రియ ఇతిహాసం. జరిగిన చరిత్రము కావ్యంగా వ్రాస్తే ఇవి ఇతిహాసం అవుతుంది.

నిర్దిష్టంగాలేని కొన్ని కావ్యాల్ని ఉపకావ్యాలు, క్షుద్రకావ్యాలు అనే పేరుతో పిలుస్తారు. క్షుద్ర కావ్యం అంటే చిన్న కావ్యం అని అర్థం. వీటిల్లో ఉదాహరణలు, యక్షగావాలు,

తారావళి, దండకం, అప్పకవి ముక్తకం, ద్వికం, త్రికం, సప్తశతివంటి వాటిని కూడా కావ్యభేదాలుగా పేర్కొన్నారు. గద్యకావ్యాల్లో కథ, పరికథ, ఖండకళ అఖ్యాయిక, పర్యాయ బంధం, సకల కథ, ఉపకథ వంటి భేదాలున్నాయి.పాశ్చాత్యులు కవిత్వాన్ని ఆత్మాశ్రయ కవిత్వం, పరాశ్రయ కవిత్వం అని రెండు విధాలుగా విభజించారు. ఒక కవి ఒక సన్నివేశాన్ని చూచినప్పుడుగాని, ఒక విషయాని గూర్చి విన్నప్పుడుగాని కలిగే స్పందనను నేరుగా వివరిస్తే అది అత్యాశ్రయ కవిత్వం, తన భావాలను ఇతరులద్వారా అంటే పాత్రల ద్వారా చెప్పిస్తే అది పరాశ్రయ కవిత్వం.

....................................

ప్ర. 3. కావ్యహేతువులను పేర్కొనండి?

॥ ఒక కావ్య నిర్మాణానికి కావలసిన సాధన సామాగ్రిని కావ్యహేతువులు అని మన అలంకారికులు పేర్కొన్నారు. కవిత్వం కొందరికి పుట్టుకచేతనే వస్తుందని, పూర్వజన్మ సంస్కారంవల్ల, దైవానుగ్రహంవల్ల కలిగే కవితాశక్తి జన్మసిద్ధంగానే వుంటుందని అలంకారికులు చెప్పారు. పాశ్చాత్య విమర్శకులు కూడా 'కవిత్వం పుట్టుకతోనే వుంటుంది' అని తెలియజేశారు. సహజ కవితా ప్రతిభ కలవారు చెవికి, కంటికి ఆనందాన్ని కలిగించే వస్తువులను గూర్చి విన్నప్పుడు, చూచినప్పుడు రకరకాల చేష్టల ద్వారా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తారు. ఈ ఆనందం అనే బీజం క్రమక్రమంగా మొలకెత్తి ఒక మాటగానో, లేక ఒక పాటగానో మారిపోతుంది. ఇలా కవిత్వం పుట్టటానికి వారిలో సహజంగా వుండే శక్తి కారణమౌతుంది.ఆలంకారికులు ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం అనే మూడింటిని కావ్యహేతువులుగా పేర్కొన్నారు. ఈ ప్రతిభకే శక్తి అనే మరో పేరు కూడా

వుంది. కవియైనవాడు దేనివలన వస్తు విస్తరంలో అనంతత్త్వాన్ని, ఆనందమయత్వాన్ని చూడగలుగుతున్నాడో ఆదర్శనమే శక్తి యొక్క లక్షణమని' అది 'క్రాంత దర్శనమ'ని మన పండితులు, 'దివ్యదర్శనమ' ని పాశ్చాత్యులు అనిర్వచనీయ గుణంగా పేర్కొన్నారు. ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం ఈ మూడు కలిపితే కావ్యహేతువులౌతాయని 'దండి' చెప్పాడు.శక్తిర్నిపుణతాలోకశాస్త్ర కావ్యాద్యవేక్షణాత్ కావ్యాజ్ఞ శిక్షయాభ్యాస ఇతి హేతుస్తదుద్భవే"అని మమ్మటుడు అన్నాడు. అంటే ప్రతిభ, వ్యుత్పత్తి అభ్యాసం ఈ మూడు కలిసినప్పుడు మాత్రమే కవిత్వం పుడుతుందని వీరు భావించారు.

ప్రతిభ : కావ్య హేతువుల్లో ప్రతిభ అత్యంత ప్రధానమైనది. ఈ ప్రతిభను గూర్చి అభినవగుప్తుడు ప్రతిఖా అపూర్వవస్తు నిర్మాణ క్షమాప్రజ్ఞా అని నిర్వచించి అనిర్వచనీయమైన ఆ శక్తికి కొంచెం మూర్తిమత్వం కల్పించాడు. కవిలో ఎంత సహజ శక్తి ఉన్నప్పటికీ తనశక్తితో కావ్య నిర్మాణాన్ని చేయగలిగినప్పుడే ఆ లక్షణం కావ్యహేతువుగా కొనియాడబడుతుంది అని ఆయన వివరించాడు. ఎప్పటికప్పుడు వికసించే ప్రజ్ఞయే ప్రతిభ అని భట్టతోతుడు అన్నాడు. ఈ నిర్వచనాలను పరిశీలిస్తే కవికి ప్రతిభ అత్యంత కీలకమైనది అని తెలుస్తుంది. లోకంలో కవి మాదిరిగా హృదయంచేత మనసుచేత, ఒక వస్తువును చూచి ఆనందించే మామూలు మనుషులు కూడా వుంటారు. కాని అ మామూలు మనుషులు దాన్ని కవిత్వంగా చెప్పలేరు. అంటే మామూలు మనిషిలోని ప్రతిభ ఒక వస్తువును చూచి ఆనందించుటతోనే ఆగిపోతుంది. కాని కవిచేత కవిత్వం వ్రాయిస్తుంది.రాజశేఖరుడు ఇదే విషయాన్ని గూర్చి భావయిత్రి, కారయిత్రి అనే రెండు మాటలను పేర్కొన్నాడు. కవిచే భావింపజేసేది భావయిత్రి. ఇది

కవితోపాటు ఇతరులలో కూడా వుంటుంది. భావించిన దాన్ని కవిచేత కావ్యంగా వ్రాయించేది కారయిత్రి. ఈ రెండింటి మధ్య కొంత తేడా వుంటుంది. ఒక విషయాన్ని చూచినపుడు కవితోపాటు మామూలు మనిషి కూడా స్పందిస్తాడు. అక్కడితో అతను ఆగిపోతాడు. కొంత సమయం గడిచిన తర్వాత కవి మనసులో అది తిరిగి ప్రత్యక్షమై తీవ్రరూపం ధరించి కావ్యరచనకు దారి తీస్తుంది. ఆ రెండు పరిస్థితుల మధ్య నున్న సమయాన్ని ప్రశాంతత అంటారు. రాజశేఖరుడు దీనినే సమాధి అన్నాడు. ఈ సమాధి స్థితి కలిగినప్పుడు మనసు ఏకాగ్రతతో వుంటుంది. వర్ణింపదలచుకున్న విషయం స్పష్టంగా చక్కగా కన్పిస్తుంది. ఆ సమాధి లోపిస్తే కవి ఉత్తమ కావ్యరచన చేయలేదు.మానవుని మనోవీధిలో కదిలే హృదయకోశం, స్థిరంగావుండే మానసిక కోశం రెండూ వుంటాయి. ఈ రెండూ కవితా రచనకు దోహదం చేస్తాయి. ఒక విషయాన్ని చూచినప్పుడు మనస్సు స్పందిస్తుంది. అస్పందనవల్ల అది సంతోషాన్ని పొందుతుంది. దీనినే పాశ్చాత్యులు Emotion అని అన్నారు. కవిత్వానికి అంకురార్పణ ఈ హృదయం నుంచే జరుగుతుంది. ఈ భావానికి సహాయకారిగా భావన నిలుస్తుంది. ఈ భావన మనస్సులో పుడుతుంది. దీన్నే ఆంగ్లేయులు imagination అని అన్నారు. హృదయం నుండి భావం మనస్సు నుండి పుట్టేది భావన. ఈ రెండు ధర్మాలు కలిస్తే భావుకత్వం అవుతుంది. ఈ భావుకత్వానికే శక్తి లేక ప్రతిభ అని పేరు.

వ్యుత్పత్తి: కావ్యహేతువుల్లో రెండవది వ్యుత్పత్తి వ్యుత్పత్తి అంటే పాండిత్యం. ఒక కవి మనసులో అనేక భావాలు, ఆలోచనలు పొంగి పొర్లుతూ వుంటాయి. వాటిని వ్యక్తం చేయటానికి పాండిత్యం అవసరమౌతుంది. పాండిత్యం కేవలం చదువువల్లరాదు. లోకంలో జరిగే సమస్త విషయాలను పరిశీలించి అనుభవంగా మార్చుకోవాలి. ఏది

ధర్మం? ఏది అధర్మం? ఏది ఉచితం? ఏది అనుచితం? అనే విషయాన్ని తెలిపే జ్ఞానం

వ్యుత్పత్తి. ఈ జ్ఞానం బుద్ధి సంపదలవల్ల కలుగుతుంది. కవియైనవాడు లోకంలోని అన్ని విషయాలను నిశితంగా పరిశీలించాలి. ఆ పరిశీలన కవికి చక్కగా ఉపయోగపడుతుంది. "ఏ కళ అయినా వికాసాన్ని పొంది ఫలించాలంటే దానిని ఇతర కళల జ్ఞానము అనే భూమిలో నాటాలి" అని ఒక ఆలంకారికుడు చెప్పాడు.

అభ్యాసం: సంస్కారం తెలివితేటలకు పదును పెట్టినట్లు అభ్యాసం కవిత్వాన్ని ఉత్తమంగా తీర్చి దిద్దుతుంది. "జ్ఞానాన్ని అభ్యాసంచేత మెరుగులు దిద్దవచ్చు. ఉపేక్షచేత నాశనం చేయవచ్చు" అని మిల్టన్ అన్నాడు. పూర్వ కవుల కవిత్వాన్ని చదవటంతోపాటు ప్రకృతిని పరిశీలిస్తూ అభ్యాసం చేస్తే ఉత్తమ కవిగా రాణిస్తారు. ప్రతిభ, వ్యుత్పత్తి వున్నా అభ్యాసం లేకపోతే అది నిష్ప్రయోజనం.

కావ్యరచనకు ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసములు అనే మూడు శక్తులు అవసరమని భారతీయాలంకారికులు పేర్కొన్నారు. వీటిలో ప్రతిభా వ్యుత్పత్తులకు వారు అత్యధిక ప్రాధాన్యమిచ్చినప్పటికీ, అభ్యాసమును ఏ మాత్రము తక్కువగా అంచనా వేయకూడదని, నిర్లక్ష్యము చేయకూడదని ముక్తకంఠంతో చెప్పారు. అభ్యాసము అంటే అలవాటు, పూనిక అని చెప్పుకోవచ్చు. దీన్ని కొందరలంకారికులు 'అభియోగము' అని పేర్కొన్నారు.అభ్యాసము వల్ల కావ్యరచన మెరుగుదేరుతుంది. శైలికి వన్నె చేకూరుతుంది. రచనకు పరిణతి, నిశితత్వము కూడ కలుగుతాయి. "నిరంతర కృత్య వస్తు పరిశీలనమే" అభ్యాసమని రాజశేఖరుడు భావించాడు. కావ్యరచనకు "అమందమైన అభియోగము" కావలెనని ఆచార్య దండి తెలిపాడు.అభ్యాసమంటే పూర్వకావ్యాలను అనుకరించి రచనలు సాగిస్తూ

సమస్యాపూరణ మొదలైన వాటితో కావ్యకళా కౌశలానికి మెరుగులు దిద్దుకుంటూ బుద్ధి నైశిత్యాన్ని సమకూర్చుకోవటం, ఉత్తమ కావ్యాలను అనుశీలన చేయడం ప్రకృతిని పరిశీలించటం కూడ అభ్యాసములో భాగాలే."అభ్యాసము కూసు విద్య" అనే లోకోక్తి అభ్యాసమునకున్న ప్రాధాన్యాన్ని వెల్లడిస్తున్నది. అభ్యాసమును నిర్లక్ష్యం చేస్తే విద్య చేజారిపోతుందనే విషయాన్ని Moulton ఏ "You can improve the faculty by practice or impair it negligence" (ప్రజ్ఞను అభ్యాసముచే పోషించుకొనవచ్చును లేదా ఉపేక్షచే క్షీణింపజేయవచ్చును) అన్నాడు.

# అలంకారశాస్త్ర.

1. అలంకార శాస్త్ర ప్రాధాన్యాన్ని తెల్పండి.

జ॥ 'అలంకార' అనే శబ్దానికి సౌందర్యం అనే అర్థం వుంది. దీని దృష్టి అలంకారశాస్త్రానికి కావ్యసౌందర్య శాస్త్రం, సాహిత్య సౌందర్యశాస్త్రం అనే పేర్లు వచ్చాయి.. భాషా లక్షణాల్ని వ్యాకరణశాస్త్రం నిరూపించినట్లుగానే కావ్య లక్షణాల్ని అలంకారశాస్త్రాలు నిరూపిస్తాయి. భారతీయ సాహిత్యంలోనే కాకుండా ప్రపంచ సాహిత్యంలో కూడా కావ్య లక్షణాల్ని కూలంకషంగా ఆవిష్కరించి వ్యాఖ్యానించి విమర్శించిన ఘనత భారతీయులకు మాత్రమే దక్కుతుంది. భరతుడు మొదలు జగన్నాథ పండిత రాయల వరకు కావ్య లక్షణాల లోతును తరచి చూచిన అలంకారికులెందరో మనకు కన్పిస్తారు..అలంకార శాస్త్రం సాహిత్య కూర్పు, అలంకార సూత్రాలు మరియు సాంకేతికతలతో వ్యవహరిస్తుంది. భారతీయ సాహిత్య విమర్శలో ఒక ముఖ్యమైన అంశంగా సాహిత్య రచనల అందాల్ని వ్యక్తీకరించటమే లక్ష్యంగా గోచరిస్తుంది. సాహిత్య రచనలు పాఠకులకు ఆహ్లాదాన్ని అందించాలని భావిస్తుంది. తెలుగులో వెలువడిన స్వతంత్ర అలంకారశాస్త్ర గ్రంథాలు చాలా తక్కువ. అవి కూడా సంస్కృత అలంకార గ్రంథాలకు అనుకరణలే అయినప్పటికీ వాటికి వ్యాఖ్యానాలు, అనువాదాలు మాత్రం చాల ఎక్కువగా వెలువడ్డాయి. ఈ ఆలంకారికులందరూ కూడా తమకు పూర్వ కాలంలోను, సమకాలంలోను వచ్చిన కావ్యాల్ని, కావ్య శాస్త్ర గ్రంథాల్ని గాఢంగా పర్యాలోచన చేసి, ఆ పర్యాలోచనవల్ల, అనుభవంవల్ల నిష్పన్నమైన

ఫలితాల్ని కావ్య లక్షణాలుగా నిరూపించారు.ఇది రూపకం, అనుకరణ వంటి సాహిత్య పరికరాల ఉపయోగం కోసం మార్గదర్శకాలను అందిస్తుంది. పదాల్ని, పదబంధాల్ని ఆహ్లాదకరంగా సృష్టించటానికి నియమాలను అందిస్తుంది. పురాణ కవిత్వం, నాటకం, సాహిత్య కవిత్వం వంటి వివిధ రకాల సాహిత్యం కోసం వివిధ కవితా మీటర్లు మరియు నిర్మాణ నియమాల వినియోగాన్ని కూడా కవర్ చేస్తుంది. శాస్త్రం భారతీయ సాహిత్య సంప్రదాయంలో ఒక ముఖ్యమైన భాగంగా పరిగణింపబడుతుంది. సమకాలీన భారతీయ సాహిత్యం ఇప్పటికీ కవిత్వంలో అధ్యయనం చేయబడుతుంది.సంస్కృత భాష, దానికి సంబంధించిన సాహిత్యం, భారతీయ మతం, భారతీయ బాఙ్మయ సంస్కృతిలో అంతర్భాగంగా మారాయి. ఋగ్వేదంలోని అనేక శ్లోకాలు ఉన్నతమైన అలంకాణ కవిత్వానికి ఉదాహరణలుగా పరిగణింపబడతాయి. జ్ఞానం, కల్పన వంటి వాటిని చరిత్రతో గోవు మా కలిపే రామాయణ, మహాభారతాలు సాధారణ రచనలు మాత్రమేకాదు. అవి అసాధారణమైన లావణ్య కవితానైపుణ్యాన్ని కూడా ప్రదర్శిస్తాయి. అలంకార శాస్త్రాన్ని ఒక విశిష్టమైన, స్వతంత్రమైన వర్ణనలజి అంశంగా అధ్యయనం చేయటం ప్రాచీన కాలంలో వుండేదికాదు. ఇది భరతుని నాట్య ప్రశంస శాస్త్రంతో ప్రారంభమైంది. నాట్యశాస్త్రం ప్రధానంగా నాటకంపై దృష్టిపెట్టిన్నప్పటికీ ఇదిగుణాలు కవిత్వాన్ని ఒక శాస్త్రంగా అధ్యయనం చేయటానికి పునాది వేసింది. భామహుడు, అందలి వామనుడు, ఆనందవర్ధనుడు, అభినవ గుప్తుడు, మమ్మటుడు మొదలైన ఎందరోనుండి. అలంకారికులు అత్యున్నత రచనలు చేస్తూ కవితారంగాన్ని సుసంపన్నం చేస్తూ సాహిత్య సంప్రదాయానికి తోడ్పడ్డారు. భరతుని నాట్యశాస్త్రం, ఉద్భటుని కావ్యాలంకార సంగ్రహం, కలుగు మమ్మటుని కావ్య ప్రకాశం,

ఆనందవర్ధనుని ధ్వన్యాలోకం, విశ్వనాథుని సాహిత్య దర్పణం, ఒక్కొక్క జగన్నాథ పండితరాయల రసగంగాధరం, ధనంజయుని దశరూపకం, రామరాజ భూషణుని విషయ॥ కావ్యాలంకార సంగ్రహం, జయదేవుని చంద్రాలోకం వంటి అలంకార శాస్త్రగ్రంథాలు కల్గించి సాహిత్య కూర్పు, అలంకార సూత్రాలు వంటి విషయాలపై సమగ్రమైన అవగాహనను అందిస్తాయి. సాహిత్య విమర్శలను అధ్యయనం చేసే వారెవరికైనా ముఖ్యమైన సూచనలుగా" పరిగణింపబడతాయి. ఈ రచనలు అలంకార రంగానికి అత్యంత ముఖ్యమైన రచనలుగా కంటే, గుర్తింపును పొందాయి. వీటిల్లో కావ్య నిర్వచనాలు, కావ్యహేతువులు, కావ్యాత్మ, కావ్య, స్వభావం, కావ్య భేదాలు, నాయికానాయకుల లక్షణాలు, రసం, ధ్వని అలంకారాలు రీతులు, గుణాలు వంటి విషయాలను గూర్చి సమగ్రంగా వివరించటం జరిగింది.

......................

# అలంకార శాస్త్ర సిద్ధాంతాలు

ప్ర. 1. భరతుడు ప్రతిపాదించిన రససిద్ధాంత స్వరూపాన్ని వివరించండి.

(లేదా)

రస స్వరూపాన్ని వివరించండి.

|| రసం ఆస్వాదింపబడుతుంది. ఆస్వాదింపబడటం అంటే అనుభవింపబడటం అని అర్థం. ఈ రసం అనే పదం ఋగ్వేదంలో సోమరసం, జలం, పాలు, సారం అనే అర్థాల్లో వాడబడింది. అధర్వణ వేదంలో 'రుచి' అనే అర్థంలోను, ఉపనిషత్తుల్లో ప్రధానసారం అనే అర్థంలోనూ ఉపయోగింపబడింది. అందువల్లనే దీన్ని బ్రహ్మానంద సహోదరం అని ఆలంకారికులు పేర్కొన్నారు.

ఏదైనా ఒక కావ్యంలోని మధురమైన పద్యాల్ని చదివినప్పుడు గాని, గొప్ప నాటకాన్ని చూచినప్పుడు గాని, మధురమైన పాటలను విన్నప్పుడు గాని మన మనస్సునకు ఒక విధమైన హాయిని కల్గించే అలౌకికమైన ఆనందం కల్గుతుంది. ఆ అలౌకిక ఆనందం యొక్క స్వభావ స్వరూపమే రసం అని తేటతెల్లమౌతుంది. భావం, భావన, ఆలోచన, పదగుంఫనం అనేవి కావ్యం యొక్క తత్త్వాలు. ఇవన్నీ ఏకావ్యంలో పరిపూర్ణంగా సమపాళ్లలో వుంటాయో అలాంటి కావ్యాన్ని చదివినప్పుడు ఆ ఆనందాన్ని పొందగల్గుతాము.

ఉదా॥ ఒక మహాకవి రచించిన శ్లోకాన్ని గాని, పద్యాన్ని గాని, చదివి అందులో గర్భితమైన భావాన్ని అర్థం చేసుకున్నప్పుడు లేదా కవి చిత్రించిన లేక వర్ణించిన దృశ్యం మన కళ్లముందు సాక్షాత్కరించినప్పుడు మనం సుమధురమైన

అనుభూతిని పొందుతాం. అలాంటి ఆ అనుభూతితో కూడిన మూర్తిదర్శనం మనకు పరమానందాన్ని కలిగిస్తుంది.మహాకవి కాళిదాసు రచించిన 'శాకుంతలం'లోని లేడి వర్ణన అపూర్వంగా వుంటుంది. అందులోని కవిగతమైన రసం బీజం. ఆ బీజం నుండి పుట్టిన చెట్టు కావ్యం. ఆ కావ్యంలో ఆవిష్కరింపబడు భావాలు పుష్పస్థానీయాలు. సహృదయ రసాస్వాదం ఆ కావ్య వృక్షఫలం.భారతీయ ఆలంకారికుల్లో మొట్టమొదటి రససూత్రాన్ని గురించి చెప్పిన ఆలంకారికుడు భరతుడు. ఆయన తన నాట్యశాస్త్రంలో "విభావానుభావ వ్యభిచారి సంయోగాత్రస నిష్పత్తిః" అని నిర్వచించాడు అంటే విభావాలు, అనుభావాలు, వ్యభిచారి భావాఅలంకార శాస్త్ర సిద్ధాంతావివరించారు. కాని ఈ సూత్రంలో సంయోగ, నిష్పత్తి అనే పదాల్ని గూర్చి ఎక్క వివరించలేదు. అందువల్ల కొందరు అలంకారికులు ఆ పదాల అర్థాలను వారియ సిద్ధాంతాలకు అనుగుణంగా మలచుకున్నారు, కాని రససిద్ధాంతాన్ని గూన్ని చక్కగా స్పష్టంగా, క్లుప్తంగా నిర్వచించిన భరతుని యొక్క రససూత్రమే పరమ ప్రామాణికంగా నిలిచింది.

"కండ చక్కెరలు కలువగా జలం పానకమగు విధంగా విభావ, అనుభావ, సంచార భావాలచే పరిపుష్టమై, అధికంగా ఆస్వాద్యయోగ్యమైన స్థాయిభావం రసం" అని భట్టుమూ తన కావ్యాలంకార సంగ్రహంలో రసస్వరూపాన్ని వివరించారు. కావ్యానుశాసనం, సాహిత దర్పణం, ప్రతాపరుద్రీయం వంటి గ్రంథాల్లో కూడా రససూత్రాన్ని గురించి విపులంగా విశదీకరించారు. విభావ, అనుభావ, సాత్త్విక వ్యభిచారి భావాల చేత ఆస్వాద్యయోగ్యతన పొందింపబడిన స్థాయి భావం రసం అని పెక్కురు అలంకారికుల అభిప్రాయంగా స్పష్టమగుతుంది. సామాజికుల

మనస్సుల్లో ఉన్న స్థాయియే రసం, కావ్యం ద్వారా పుట్టిం మనోభావమే స్థాయిభావం. అది విభావాది సాధన సామాగ్రితో కలిసి రసంగా ఆవిర్భవిస్తుంది అని వారు చెప్పారు. కాని విశ్వనాథ, హేమచంద్రులు వంటివారు. సాత్తి భావాన్ని గూర్చి చెప్పలేదు.

రససూత్రంలో ప్రధానంగా 1. విభావం, 2. అనుభావం, 3. వ్యభిచారి భావం లేదా సంచారిభావం, 4. సాత్త్వికభావం అనే నాల్గు భావాలుంటాయి. భావం అంటే చిత్తవృత్తి విశేషం. అది కావ్యార్థాన్ని సహృదయుల చేత ఆస్వాదింపజేస్తుంది. ఈ నాల భావాల్లో మొదటి రెండు భావాలైన విభావ అనుభావాలు కావ్యంలో ఉంటాయి. మిగిలిన వ్యభిచారి, సాత్త్వికభావాలు పాఠకునిలో ఉంటాయి. ఈ నాలుగు భావాల్ని కలిపి రససాధన సామాగ్రి అని అంటారు.

- విభావం: “విశేషేణ భావ్యతే ఇతి విభావః” విశేషంగా భావింపజేసేది విభావం విభావం అంటే విజ్ఞాపనం. ఈ శబ్దానికి నిమిత్తం, హేతువు అనే పర్యాయపదాలు కూడా ఉన్నాయి. వాచికం, ఆంగికం, సాత్త్వికం వంటి భావాలు వీనిచేత ప్రభావితమౌతాయి. సహృదయులైన సామాజికుల మనస్సుల్లో వాసనా రూపంగా అంటే బీజప్రాయంగా ఉన్న రతి మొదలైన భావాలు దేనిచేత అంకుర రూపంలో అస్వాద్యమవుతాయో అవే విభావాలు రసోత్పత్తికి కారణమైన విభావాలు 1. అలంబన విభావం, 2. ఉద్దీపన విభావం అని రెండు విధాలుగా ఉన్నాయి.) ఆలంబన విభావం: అలంబనమంటే ఆధారం అని అర్థం ఇది రససమవాయి కారణం, ఏది లేకపోవుట వల్ల రసోదయం కాదో అది రససమవాయి కారణం. నాయికా నాయకులు లేకపోవటం వల్ల రసోదయం కాదు, కాబట్టి నాయికా నాయకులు లేకపోవటం ధనసమవాయి కారణం అవుతుంది.

ఉదా|| నల దమయంతులు, సీతారాములు, శకుంతలా దుష్యంతులు.

- శృంగారరసంలో నాయికానాయకులు అలంబన విభావాలు, ఈ శృంగారరసం నాయికా నాయకులను ఆశ్రయించి ఉంటుంది.
- ఆ) ఉద్దీపన విభావం: "ఉద్దీపన విభవాస్తే రసముద్దీపయన్తియే" రసాన్ని ఉద్దీపింపజేసేది ఉద్దీపన విభావం. అంటే అలంబనం చేత ఉత్పన్నమైన స్థాయిని ఉద్దీపింపజేసేది అని అర్థం. గుణాలు, చేష్టలు అలంకృతులు ఉద్దీపనాలు, రత్యాదులు ఆలంబనాలు, నాయికా నాయకుల రూప యౌవనాలు గుణాలు. వారి హావభావాలు చేష్టలు, మలయానిల చంద్రాదులు, తటాకాలు మొదలైనవన్నీ శృంగార రసానికి ఉద్దీపన విభావాలు. వికాసానికి ఉచితమైన వర్ణనలు స్థాయి.
- 2. అనుభావం: వాక్కు అంగ, సత్త్వకృతమైన అభినయం దేనితో అనుభావితమౌతుందో అది అనుభావం అవుతుంది. రత్యాదికమగు స్థాయి భావాల్ని సామాజికులచే అనుభవింపజేసే అనుభావాలు విభావం కారణంగా పుడతాయి. కాబట్టి అనుభావాలు అయ్యాయి. ఇవి 1. మనోభవాలు, 2, వాగ్భవాలు, 3. కాయజాలు, 4. బుద్ధిజాలు అని నాల్గు విధాలుగా ఉంటాయి. సాహిత్య దర్పణంలో వీటిని 18 రకాలుగా పేర్కొన్నారు. విభావాలు కారణరూపాలు. అనుభావాలు కార్యరూపాలు. హావభావాది చేష్టలు శృంగార కార్యాలు కావటం వల్ల అనుభావాలవుతున్నాయి. విభావం అనుభావం అనుభావం విభావం అవుతుంది. రెండునూ సంచారులవుతాయి. సంచారి భావాలు పరస్పరం అనుభావాలు అవుతాయి. అంటే ఈ భావం పరస్పరం పరివర్తనం చెందుతుంటుంది అని అర్థం.
- సాత్త్విక భావాలు : పరగతాలైన సుఖదుఃఖాదులను భావించి తన్మయత్వాన్ని

- • పొందటాన్ని సాత్త్వికమంటారు. సత్త్వసంబంధ భావాలు సాత్త్వికభావాలు. రసస్తమ స్పర్శలేని భావం సాత్త్వికం. ఇవి 1. స్తంభం, 2. ప్రళయం, 3, అశ్రువు, 4. స్వేదం, 5. వైస్వరం, 6. రోమాంచం, 7. కంపం, 8. వైవర్జ్యం అని 8 విధాలుగా ఉన్నాయి.
- 3. వ్యభిచారి భావాలు లేక సంచారి భావాలు విశేషంగా చరించే భావాలు వ్యభిచారి భావాలు. ఇవి రసోత్పత్తికి సహాయపడతాయి. సంచారి భావం అంటే ఎల్లప్పుడూ వసం పెదజల్లే భావం అని అర్థం. స్థాయిభావం సముద్రం వంటిది. సముద్రంలోని67 తరంగాలు పైకిలేస్తూ క్రిందికి పడుతూ ఒక అశ స్థాయి భావాల్లో విశేషంగాసంచి వరకు వ్యభిచారి భావాలు స్థాయి భావంలోనేసుగురూ de సాయి రూపాన్నే పొందుతాయి, అంటే Gత్పత్తికి మహాయపడతాయి.
- స్థాయి భావాలకు, వ్యభిచారి భావాలను ఎంతో వ్యత్యాసం నుండి ప్రతి ప్రాణిలో వాసనా రూపంలో ఉండే భావాలు మధ్యలోనే నశించి పోయేని వ్యధి వారి భావాలు, అవి రసాస్వాదం జతీసి వర కొందరిలో అసలు పుట్టవు. స్థాయిభావం ఒక్కొకసారి వ్యచారి భావం. వ్యభిచారిభావం ఎప్పుడూ స్థాయిభావం కాదు.